క్లుప్తంగా

ఐకేపీ సీసీలతో ఏపీడీ సమీక్ష

కారేపల్లి: కారేపల్లి ఇందిరాక్రాంతి పథం (ఐకేపీ) సీసీలతో ప్రాజెక్టు అడిషనల్ పీడీ నూరుద్దీన్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఇటీవల మండలంలోని పలు గ్రామ సమాఖ్యల్లో స్వయం సహాయక సంఘాల్లో గ్రామ దీపికలు రుణాలు ఇప్పించే క్రమంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని, దీనికి సంబంధించి ఈ తతంగమంతా సీసీల కనుసన్నుల లోనే జరుగుతుందని ఆరోపణలు రావడంతో ఏపీడీ విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఈ సమీక్షలో ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు పాల్గొన్నారు.

భూమిపూజ

ఎర్రుపాలెం: మండలంలో కండ్రిక గ్రామంలో శ్రీమహా కామేశ్వరి ఆధ్యాత్మిక ఆశ్రమం నిర్మాణానికి బుధవారం ఆధ్యాత్మిక ట్రస్ట్ చైర్మన్ సరికొండ శంకర్‌రాజు భూమిపూజ చేశారు. శాస్త్రోక్తంగా శంకుస్థాపన, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, వాస్తుహోమం చేశారు. ఆశ్రమ నిర్మాణం పూరైన తర్వాత నిత్యం గోశాలలో గోపూజలు, హోమాలు చేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సరికొండ శంకర్‌రాజు, స్థలదాత మిరియాల శ్యామ్ నాయకులు కృష్ణార్జున రాజు, ప్రసాద్, అంకిరెడ్డి, మురళీధర్, ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు సన్మానం



ప్రాజెక్ట్ ఇంజనీర్ లక్ష్మణమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ప్రాజెక్ట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న లక్ష్మణమూర్తి ఇటీవల బదిలీపై రామగుండం డివిజన్-2 వెళ్తుండటంతో బుధవారం ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఓ ప్రహ్లాద్, వర్క్‌షాప్ ఇంజనీర్ పూర్ణచందర్, వర్క్‌షాపు ఇంజనీర్లు శ్రీనివాస్, వినయ్‌కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు చెన్నకేశవరావు, రత్నాకర్‌బాబు, మున్వర్‌ఖాన్, రాజారాం, కుమార్, రమేష్, రత్నాకర్, ఆజాద్, పాట్టి కిరణ్, కిషన్‌రావు, కోటేశ్వరరావు, రవిబాబు, మజీద్, రవిశంకర్, శంకర్ పాల్గొన్నారు.

కొనసాగిన కోటమైసమ్మ జాతర వేలం

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మతల్లి జాతర సందర్భంగా నిర్వహించే వేంటపాట బుధవారం కొనసాగింది. జాతరలో.. కొబ్బరికాయలు, పూజాసామగ్రి అమ్ముటకు రూ.4లక్షల 55వేల వరకే పాట రాగా.. లడ్డు, పులిహోర అమ్ముకోనుటకు పాటదారులు రూ.60 వేలు పాట పాడారు. గతేడాది కంటే తక్కువ వేలం పలకడంతో వాటిని వాయిదా వేశారు. అదే విధంగా కొబ్బరిచిప్పలకు.. ఎం.రామేషరూ.64వేలకు పాట దక్కించుకున్నాడు. వాయిదా పడిన లైసెన్స్‌లకు వేలం తేదీని త్వరలో ప్రకటిస్తామని దేవాదాయశాఖ కార్యనిర్వాహన అధికారి వేణుగోపాలచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పర్సా సాయి, పగడాల మోహన్‌కృష్ణ, ఆలయ అర్చకులు కైలాసశర్మ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు



ముష్టికుంట్ల ఖబరస్థాన్‌లో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ముస్లింల ఖబరస్థాన్‌లో పిచ్చి మొక్కలు ఉండడంతో గ్రామానికి చెందిన మహ్మద్ రఫీ తన సొంత ఖర్చులతో జేసీబీ సాయంతో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న లింగాల కమల్‌రాజ్

మధిర: కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం మధిర పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో కమల్‌రాజ్ మాట్లాడుతూ.. అక్రమ కేసులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరావు, వైవీ అప్పారావు, జేవి రెడ్డి, వేణు, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నిర్ధారణ సర్వే ప్రారంభం



వైరారూరల్: రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వే నిర్వహిస్తున్న అధికారులు



ఏన్కూరు: సర్వే చేస్తున్న ఏఓ నర్సింహారావు



మధిరరూరల్: సర్వే చేస్తున్న ఏఓ

ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ కోసం అర్హులైన రైతులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుటుంబ నిర్ధారణ సర్వే పనులు బుధవారం మండలాల్లో ప్రారంభమయ్యాయి. రేషన్ కార్డులేని పలువురు రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోగా.. వారి వివరాలను వ్యవసాయశాఖ అధికారులను సేకరించి రైతు డిక్లరేషన్ ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేశారు.

కొణిజర్ల: మండలంలో రేషన్‌కార్డులు లేకుండా రుణాలు పొందిన రైతులు 1,345 మందిని గుర్తించారు. ఈ మేరకు మండల వ్యవసాయాధికారి డి.బాలాజీ నేతృత్వంలో వ్యవసాయ క్లస్టర్ల ప్రకారం కుటుంబ సర్వే చేస్తున్నారు. బుధవారం మండలంలోని పెద్ద మునగాల, కాచవరం , కొండవనమాల, లింగగూడెం, గోపవరం గ్రామాల్లో సర్వే నిర్వహించారు.

ఏన్కూరు: మండలంలోని తిమ్మారావుపేటలో రైతు వేదిక నందు నిర్వహించిన సర్వేలో.. ఏఓ నర్సింహారావు, ఏఈఓలు పాల్గొన్నారు. 30, 31 తేదీల్లో నాచారం, సెప్టెంబర్ 2,3తేదీల్లో బురదరాఘవాపురం, 4,5 తేదీల్లో ఏన్కూరు, 6,9 తేదీల్లో జన్నారం, 10,11 న తూతకలింగన్నపేటలో సర్వే నిర్వహించనున్నారు.

కారేపల్లి: మండలంలోని మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో చేపట్టిన సర్వేలో 34 మంది రైతులకు కుటుంబ నిర్ధారణ చేపట్టామని మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ సర్వే సెప్టెంబర్ 17వరకు కొనసాగుతుందని, మండలంలోని 1,468మంది రైతులకు నిర్ధారణ చేయాలని సూచించారు.

వైరారూరల్: మండలంలోని తాటిపూడిలో నిర్వహించిన సర్వేను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి మయాన్ మంజుఖాన్ ప్రారంభించారు. ఆ తర్వాత 60 మంది రైతులకు రేషన్‌కార్డులు లేవని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సైదులు, రాజేష్, కీర్తి, వెంకటనర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

మధిరరూరల్: మండలంలోని ఖమ్మంపాడు రైతువేదికలో బుధవారం నిర్వహించిన కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డీఎస్.కే.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో జరిగే సర్వే కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని, అనంతరం సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

ఎర్రుపాలెం: మండలంలోని సఖినవీడు గ్రామంలో నిర్వహించిన సర్వేలో 78 మంది రైతుల నుంచి మండల వ్యవసాయాధికారి ఎం.రాధ దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేశారు. ఏఓ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో మొత్తం 3,213 మంది రైతు కుటుంబ సభ్యుల వివరాలు నిర్ధారణ చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈఓ కృష్ణకుమారి, తదితరులున్నారు.

ముదిగొండ: మండలపరిధిలోని వెంకటాపురంలో జరుగుతున్న రుణమాఫీ సర్వేను మధిర ఏడీఏ విజయ్‌చంద్ర బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ సరిత, ఏఈఓ మౌనిక, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని తెలగవరం, రేజర్ల గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో వ్యవసాయాధికారులు రైతుల దరఖాస్తులు, ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో తల్లాడ ఏఓ ఎం డి.తాజుద్దీన్, ఏఈఓలు నరేష్, మాధవి, త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారంలో రైతు రుణమాఫీలో భాగంగా బుధవారం మండల వ్యవసాయాధికారి వై.శ్రీనివాసరావు ఆధ్వర్యాన రుణమాఫీ కుటుంబ సర్వే నిర్వహించి ఆన్‌లైన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్ పాల్గొన్నారు.

పెనుబల్లి: పెనుబల్లి రైతు వేదికలో బుధవారం గ్రామానికి చెందిన 45 మంది తెల్లరేషన్ కార్డు లేని రైతులు తమకు రుణమాఫీ కాలేందంటూ అందించిన దరఖాస్తులను వ్యవసాయశాఖాధికారి ఏవీఎస్ రాజు స్వీకరించి ఆన్‌లైన్ చేశారు.



సత్తుపల్లిరూరల్: కిష్టారంలో యాప్‌లో ఫొటో అప్‌లోడ్ చేస్తున్న అధికారులు



ముదిగొండ: వెంకటాపురంలో..



కొణిజర్ల: పెద్దమునగాలలో యాప్‌లో ఫొటో అప్‌లోడ్ చేస్తున్న ఏఓ బాలాజీ

బొగ్గు డంపింగ్ యార్డు నిర్మించొద్దు..



రైల్వే డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, నాయకులు

పెనుబల్లి: మండలంలోని పార్థసారధీపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్మిస్తున్న సింగరేణి బొగ్గు డంపింగ్, రైలుకు లోడింగ్ యార్డును నిర్మించొద్దు.. అంటూ గ్రామస్తులు బుధవారం ఆందోళన చేశారు. ప్రస్తుతం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ నుంచి రైలుమార్గం ద్వారా రాష్ట్ర నలుమూలలకు బొగ్గును సరఫరా చేస్తున్నారు. ఇంకా బొగ్గు నిల్వలు ఉండడంతో టిప్పర్ల ద్వారా రోడ్డు మార్గాన సరఫరా జరుగుతుంది. దీనికి తోడు ఈ డప్పింగ్ యార్డ్ గ్రామానికి 10 మీటర్ల దూరంలో ఉండడమే కాకుండా, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు, రైతులకు బొగ్గు లోడింగ్ వల్ల వాయు కాలుష్యంతో పాటు తమ పొలాలకు వెళ్లే దారుల్లో కందకాలు తవ్వారంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో దయానంద్ ఆందోళన చేస్తున్న గ్రామస్తుల వద్దకు చేరుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. రైల్వే శాఖ, సింగరేణి శాఖ వల్ల తమ గ్రామంలోని చెరువుకు సైతం వర్షపునీరు రాకుండా కందకాలు తవ్వి నీటిని మళ్లించారని, తమ గ్రామంలో ఏజెన్సీ, గిరిజన చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న డప్పింగ్ యార్డు పనులు వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు ఆయనకు విన్నవించారు. సింగరేణి, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని దయానంద్ వారికి హామీ ఇవ్వడంతో పరిస్థితి శాంతించింది. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, శ్రీనివాసరావు, సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, రామారావు, వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, మాధవరావు, ప్రకాశ్, ఆదినారాయణ, విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం..

సత్తుపల్లిటౌన్: విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని, ఆటలతో పాటు అన్ని రంగాలలోనూ ప్రతిభ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. 26 టీమ్‌లు రాగా బాలుర, బాలికల విభాగాలలో జూనియర్, సీనియర్ కేటగిరిలుగా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, తోట సుజలరాణి, హెచ్ఎంలు నాగేశ్వరరావు, యాకోబు, దూదిపాల రాంబాబు, షాకీర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ..

స్థానిక క్యాంప్ కార్యాలయంలో 89 మంది లబ్ధిదారులకు రూ.89.10 లక్షల కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. 106 మంది లబ్ధిదారులకు రూ.22.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ఆనంద్, ఎండీ కమల్‌పాషా, కంటే నాగలక్ష్మి, వినుకొండ కృష్ణ పాల్గొన్నారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు

మానవ అక్రమ రవాణాను అరికట్టండి

తల్లాడ: ప్రతి ఒక్కరూ మానవ అక్రమ రవాణాను అరికట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా అన్నారు. బుధవారం స్కోఫ్ ఆర్డీ మై చాయిస్ ఫౌండేషన్, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో మండలంలోని నూతనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సురక్షిత గ్రామ కార్యక్రమం అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అక్రమ రవాణా అనేది నానాటికీ పెరిగిపోతుందన్నారు. దీని నివారణకు అవగాహన అవసరమన్నరు. బాలికలు చదవుపై శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో స్కోఫ్ ఆర్డీ కోఆర్డినేటర్ సుజాత, పాఠశాల హెచ్ఎం రమేష్, జాన్సీ, వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ లక్ష్మా, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, విజయలక్ష్మి, ఆశ వర్కర్లు, గ్రామ దీపికలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా

ఉద్యోగ భద్రత కల్పించాలి



కొణిజర్ల కేజీబీవీ కళాశాల వద్ద పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అశోక్

ఏన్కూరు/కొణిజర్ల: రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీలో పనిచేస్తున్న సుమారు 7వేల మందిని పర్మినెంట్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం ఏన్కూరులోని, కొణిజర్లలోని బస్వాపురం లోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి పోస్టర్లు ఆవిష్కరించారు. ఉద్యోగుల సమస్యలపై ఈనెల 30న హైదరాబాద్ ఎస్పీడీ కార్యలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో స్వాతి, తులసి, వినోద, విజేత, నాగమణి, జయమ్మ, శివమణి, రాధమ్మ, అనసూర్య, అనిత, ఇందిర పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

గ్రామాల్లో వైద్య శిబిరాలు..



పెనుబల్లి: పరీక్షలు చేస్తున్న లంకాసాగర్ వైద్యులు

పెనుబల్లి: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని లంకాసాగర్ పీహెచ్‌సీ హెచ్ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని లింగగూడెంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించి.. పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా పారా మెడికల్ సిబ్బంది, ఆశాలతో ఆరు టీమ్స్‌గా ఏర్పడి గ్రామంలో ఇంటింటి ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. జీపీ సిబ్బందితో కలిసి బ్లీచింగ్ చల్లడం, నీటి నిల్వలు తొలగించడం, మురికి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ వైద్య శిబిరాన్ని డీపీఎంఓ డేవిడ్ పరిశీలించారు. కార్యక్రమంలో లంకాసాగర్ పీహెచ్‌సీ హెచ్ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది నాగేశ్వరరావు, బసిరుద్దీన్, పొట్టమ్మ, కవిత, ఐలేఖ్య, కరీముల్లా, రవి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కాకర్లపల్లిలో జ్వర సర్వే..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లిలో గంగారం పీహెచ్‌సీ ఆధ్వర్యాన బుధవారం ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. అదేవిధంగా వైద్య శిబిరం నిర్వహించి జ్వర పీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటేశ్వరరావు, హెచ్ఎస్ రామారావు, ఏఎన్ఎంలు పద్మావతి, మంజుల, ఎంఎల్‌హెచ్‌పీ అనిత, పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్ పాల్గొన్నారు.

సత్యనారాయణపురంలో..



సత్యనారాయణపురంలో..

ఎర్రుపాలెం: మండలంలోని సత్యనారాయణపురంలో బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో వైద్యురాలు శంకుతల 56 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు.

ఏన్కూరు: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారి రాములు కోరారు. బుధవారం మండలంలోని కేసుపల్లిలో నిర్వహించిన వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. హెచ్ఈ సంపత్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఏన్కూరు: కేసుపల్లిలో..

నోట్ పుస్తకాలు వితరణ

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నూతనకల్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. అలాగే పెన్నులు, స్కేల్స్, పలకలు పంపిణీ చేశారు. కెన్నేటి ప్రభాకర్‌రావు వాటిని స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ..



పాఠశాలకు టీవీ అందిస్తున్న దృశ్యం

ఏన్కూరు: మండలంలోని గంగుల నాచారం పాఠశాలకు హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం టీవీ వితరణగా అందించారు. నాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగేశ్వరావు జ్ఞాపకార్థం మండల విద్యాశాఖాధికారి జయరాజు చేతుల మీదుగా టీవీ అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోపి, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ నర్సమ్మ పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగులు..



వైరాలో వీధి వ్యాపారికి గొడుగు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ జీఎస్‌టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు సాయంతో అందజేసిన లయన్స్ గొడుగులను బుధవారం క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు కొత్త బస్టాండ్ సెంటర్లోని వీధి వ్యాపారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొల్లా రాంబాబు, చింతోజు నాగేశ్వరరావు, కట్లసురేష్, పులి కృష్ణార్జునరావు, వనమా చిన్ని, చౌడవరపు బద్రి నారాయణ, ప్రసన్న పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు నిత్యావసరాలు..

పెనుబల్లి: నిరుపేద మహిళలకు సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు నిత్యావసరాలు వితరణగా అందజేసినట్లు క్లబ్ బాధ్యులు ఎస్‌కె.అబ్దుల్ సలాం తెలిపారు. క్లబ్ సభ్యుడు రామడుగు రాజా నూతనంగా మెడికల్ షాపు ప్రారంభిస్తున్న సందర్భంగా ఆయన ఇచ్చిన రూ.2 వేల వితరణతో పెనుబల్లిలోని నిరుపేద మహిళ గోదా రాములమ్మకు బియ్యం, నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ఎస్.సుబ్బారావు, శ్రీదర్, ఆనంద్, జయారం తదితరులు పాల్గొన్నారు.

మేజర్ కాల్వలకు సాగునీరు అందించాలి



రెగ్యులేటర్‌ను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

ఏన్కూరు: ఏన్కూరులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువకు హెడ్ రెగ్యులేటర్ ఫిట్ చేసి తల్లాడ, ఏన్కూరు, కొణిజర్ల మండలాల్లో సాగు భూములకు సాగర్ జలాలు అందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని హెడ్ రెగ్యులేటర్ షటర్స్‌ను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రెగ్యులేటర్ మరమ్మతులు పేరుతో గతంలో దానిని తొలగించినందున సిరిపురం, నూకలంపాడు, ఆరికాయలపాడు మేజర్‌లకు సాగునీరు అందడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు చలపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మా, వెంకటేశ్వరావు, రాందాస్, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి



ఇల్లెందు ఏరియా జీఎం జాన్‌బాబుకు వినతి పత్రం అందజేస్తున్న సింగరేణి గ్రామస్తులు

కారేపల్లి: సింగరేణి బొగ్గగనులకు పుట్టినిల్లు అయిన సింగరేణి సంస్థ దత్తత గ్రామమైన సింగరేణి (కారేపల్లి) గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని.. ఇల్లందు ఏరియా జీఎం జాన్‌బాబుకు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం అందించారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు హనీఫ్, టోనీవీరప్రతాప్, ఉమాశంకర్, మజీద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీకి వినతి



వైరా ఏసీపీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వైరా: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలో మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కడికి అవగాహన కల్పించాలని కోరుతూ మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వైరా ఏసీపీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాడు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రసాయనాలు వాడిన వినాయక విగ్రహాల వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు. సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రంగు శ్రీలత, ఉష, వసంత, ప్రశాంతి, నాగార్జున పాల్గొన్నారు

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కొణిజర్ల: మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీ దొండపాటి శ్రీనివాస్ నేతృత్వంలో క్రీడలు, చదువుల ఆవశ్యకతను తెలియజేస్తూ పుస్తకాలతో క్రీడా దినోత్సవ ప్రదర్శన చేశారు. అనంతరం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం అబ్రహం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేయించాలి



పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్

కారేపల్లి: గ్రామాల్లో జీపీ వర్కర్లతో పారిశుద్ధ్య పనులు చేయించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామేష్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకిట్యాతండాలో చేస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లోకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యావలంటీర్లకు జీతం అందజేసిన దాతలు



విద్యావలంటీర్‌కు నగదు అందజేస్తున్న దాతలు

బోనకల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడు లేకపోవడంతో 10వ తరగతి విద్యార్థులు ఇబ్బందుల దృష్ట్యా విద్యా వలంటీర్ బానోత్ త్రివేణిని ఏర్పాటు చేశారు. ఆమెకు ప్రతినెల 8వేల రూపాయిలు ఇచ్చేందుకు గానూ.. దాతలు బానోత్ కొండ రూ.5వేలు, తెల్లాకుల శ్రీనివాసరావు రూ.3వేలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోపిచంద్, ఎస్ఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నరసింహారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.